క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : రోడ్డు వెడల్పు పనులు నిర్వహిస్తున్నందున సోమవారం పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇస్లాంపుర, పాట్లుగడ్డ, సిమెంట్ రోడ్డు, లైన్‌వాడ, అక్కలాయిగూడెం ప్రాంతాల్లో ఉదయం 9.30 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

నల్లగొండ టౌన్ : ఆశా కార్యకర్తలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆశా కార్యకర్తల డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం వల్లనే సమ్మెకు వెళ్లాల్సి వస్తోందన్నారు.

నేడు ఆలయ హుండీ లెక్కింపు

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం స్టేజీ వద్ద ఉన్న శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీని సోమవారం లెక్కిస్తున్నట్లు ఆలయ చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి, ఈఓ జల్లేపల్లి జయరామయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ సిబ్బంది సకాలంలో హాజరు కావాలన్నారు.

లింగయ్యకు నివాళి

చిట్యాల : మండలంలోని ఆరెగూడెం గ్రామ సీపీఎం నాయకుడు లడే లింగయ్య ప్రథమ వర్ధంతి ఆదివారం సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగయ్య స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, లడే రాములు, గ్రామ శాఖ కార్యదర్శి లడే శ్రీను, పేర్వారం రాములు, శేఖర్, సత్తయ్య పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా చిలువేరు వేణు


నియామక పత్రం అందుకుంటున్న వేణు

చండూరు : బీసీ యువజన సంఘం గట్టుప్పల్ మండల అధ్యక్షుడిగా చిలువేరు వేణు నియమితులయ్యారు. ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్ ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో వేణుకు నియామక పత్రం అందజేశారు.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని ది లారీ అసోసియేషన్ స్థలంలో పార్కింగ్‌కు అనుమతి లేని స్థలంలో నిలుపుతున్న 10 టైర్స్ లారీలను తొలగించాలని ఆ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సామ కృష్ణారెడ్డి, కార్యదర్శి రాచకొండ వెంకటయ్య, కోశాధికారి పుట్ట చంద్రయ్యలు మాట్లాడుతూ తమ ఆధీనంలో ఉన్న స్థలంలో కొందరు 10 టైర్స్ లారీలను పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు.

పని చేస్తున్న వారికే టికెట్ ఇవ్వాలి

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న వారికి అధిష్టానం టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నేత దైద రవీందర్ కోరారు. ఆదివారం నకిరేకల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు తమ రాజకీయ అస్తిత్వం కోసం కాంగ్రెస్ పార్టీలోచే రి చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. ఇంతకాలం పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించాలన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లిలో ఆదివారం త్రైత సిద్ధాంతం–ప్రబోధ సేవా సమితి హిందూ /జ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు పగిడిమర్రి వెంకటేశం ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మేకల శ్రీనివాస్, చంద్రమౌళి, చక్రధర్, రంగారెడ్డి, సైదులు, లింగస్వామి, కమలాకర్, వెంకటమ్మ, కవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ జనరల్ సెక్రటరీగా గంట సత్యం

చండూరు : తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని ఉడతలపల్లి గ్రామానికి చెందిన గంట సత్యం నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు ఆదివారం హైదరాబాద్‌లో సత్యంకు నియామకపత్రం అందజేశారు. సత్యం మాట్లాడుతూ ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.


నియామక పత్రం అందుకుంటున్న సత్యం

నెరవేరిన దశాబ్దాల కల..

- రూ. 24 కోట్ల వ్యయంతో మూసీ నదిపై హైలెవల్ బ్రిడ్జి, అప్రోచ్ రోడ్ల నిర్మాణం
- నేడు బ్రిడ్జిని ప్రారంభించనున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్

శాలిగౌరారం : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం, మోత్కూరు, తిరుమలగిరి మండలాలతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం ఎట్టకేలకు నెరవేరింది. శాలిగౌరారం మండలం గురుజాల, యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మానాయికుంట గ్రామాల మధ్య ఉన్న మూసీ నదిపై రూ.24 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జి, అప్రోచ్ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు ప్రయాణ కష్టాలు తీరిపోయాయి.

పూర్తయిన బ్రిడ్జి, అప్రోచ్ రోడ్ల నిర్మాణం

మూసీ నదిపై బ్రిడ్జి లేకపోవడంతో శాలిగౌరారం మండల ప్రజలతోపాటు జిల్లా కేంద్రం నుంచి వచ్చే వాహనదారులు తుంగతుర్తి, తిరుమలగిరి, అడ్డగూరుకు వెళ్లాలంటే ఇబ్బందులు పడేవారు. 2014 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారం నిర్వహించిన గాదరి కిశోర్‌కుమార్ మూసీ నదిపై బ్రిడ్జి నిర్మిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గెలుపొందిన తర్వాత సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం మూసీనదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 2017లో రూ.18 కోట్లు నిధులు మంజూరు చేసింది. నాటి రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి చేతులమీదుగా బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మూసీనది


నిర్మాణం పూర్తయిన బ్రిడ్జి

ప్రవాహంతో అనేక అవరోధాలను అధిగమిస్తూ ఎట్టకేలకు బ్రిడ్జి, అప్రోచ్‌రోడ్ల నిర్మాణం పూర్తిచేసుకొని ప్రారంభానికి సిద్ధమయ్యింది. 500 మీటర్ల పొడవు హైలెవల్ బ్రిడ్జితోపాటూ రూ.5 కోట్ల వ్యయంతో బ్రిడ్జికి ఇరువైపులా సుమారు 1.50 కిలోమీటర్ల పొడవు అప్రోచ్ డబుల్‌లైన్ రోడ్లు పూర్తి చేశారు. బ్రిడ్జి నుంచి గురుజాల వైపు అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం గురుజాల గ్రామానికి చెందిన 12 మంది రైతుల నుంచి 4.01 ఎకరాల వ్యవసాయ భూమిని సేకరించారు. సోమవారం బ్రిడ్జిని ఎమ్మెల్యే గాదరి కిశోర్ ప్రారంభించనున్నారు.

తగ్గిన దూరం

మూసీనదిపై గురుజాల–మానాయికుంట గ్రామాల మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తికావడంతో నల్లగొండ, యాదాద్రిభువనగిరి, సూర్యాపేట, జనగామ, ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రజలకు మూసీనది ప్రయాణ కష్టాలు తీరడంతో పాటు దూరభారం తగ్గింది. శాలిగౌరారం మండల ప్రజలతో పాటు నల్లగొండ జిల్లా కేంద్రం నుంచి అడ్డగూడూరు మండల కేంద్రానికి, తిరుమలగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు వెళ్లాలంటే అటు సూర్యాపేట, ఇటు భువనగిరి మీదుగా సుమారు 60 నుంచి 80 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు గురుజాల–మానాయికుంట బ్రిడ్జి పూర్తికావడంతో దూరం తగ్గింది.


పూర్తయిన అప్రోచ్ రోడ్డు

ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చా



తుంగతుర్తి నియోజకవర్గంలోని శాలిగౌరారం, అడ్డగూడూరు మండల మధ్య ఉన్న మూసీ నదిపై బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో మూసీ నది నుంచి ప్రయాణించడం కళ్లారా చూశా. బ్రిడ్జి నిర్మించి ప్రజల కష్టాలు తీర్చాలని కంకణం కట్టుకున్నా. అందుకే ప్రజలకు హామీ ఇచ్చి నేరవేర్చా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూనే ఉంటా.

– గాదరి కిశోర్‌కుమార్, తుంగతుర్తి ఎమ్మెల్యే

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

నార్కట్‌పల్లి : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యాణాల అశోక్‌రెడ్డి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, పుల్లెంల ముత్తయ్య, దుబ్బక పావని శ్రీదర్, సర్పంచ్‌లు గోసుల భద్రాచలం, మల్గ బాలకృష్ణ, యాణాల మాధవి, రమేష్‌రెడ్డి, మేడి పుష్పలత శంకర్, బద్దం వరలక్ష్మిరాంరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నార్కట్‌పల్లి మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఢిల్లీ కిరణ్, దండిగె వెంకన్న కుటుంబ సభ్యులు ఆ గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ యేట సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ ముత్యాలు, నరేష్, సుదర్శన్, పరమేష్, చిన్న భద్రాచలం, జల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లి మండల పరిధిలోని యూఎస్‌టీఎల్ కంపెనీ ఎదుట నార్కట్‌పల్లి లారీ ఓనర్ల చేస్తున్న ధర్నాకు ఎమ్మెల్యే సంఘీభావం తెలిపి మాట్లాడారు. కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ల అధ్యక్షుడు యుగేందర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సూరారెడ్డి, రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రశంసా పత్రాలు అందజేత

నకిరేకల్ : పట్టణంలోని వివిధ కాలనీల్లో మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులకు జనవిజ్ఞాన వేదిక, పర్యావరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్ పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, ప్రతినిధులు రాపోలు రఘు, సతీష్, కృష్ణమూర్తి, బిక్కుమళ్ల శ్రీనివాస్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి : మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే చిరుమర్తి

ఆర్థికసాయం అందజేత

నకిరేకల్ మండలంలోని నడిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మాధ లక్ష్మమ్మ మృతదేహాన్ని ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

కట్టంగూర్ : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కట్టంగూర్ మండలం బొస్కర్లబాయి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు. అనంతరం పలు గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, జెడ్పీటీసీ తరాల బలరాం, ఎంపీడీఓ పోరెళ్ళ సునిత, ఎంపీఓ మహ్మద్ అర్థర్ పర్వేజ్, సర్పంచ్‌లు చినపాక పరుశురాములు, వడ్డె సైదిరెడ్డి, పనస సైదులు, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, ఉపసర్పంచ్ కత్తుల జ్యోతి దేవేందర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు పాల్గొన్నారు.

పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ


భూమి పూజ చేస్తున్న గౌడ సంఘం నాయకులు

మునుగోడు : మండలంలోని పలివెల గ్రామంలో తెలంగాణ గౌడ సంక్షేమ ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్‌గౌడ్, సర్పంచ్ గజ్జల బాలరాజుగౌడ్, ఎంపీటీసీ చెర్కు కృష్ణయ్య, పలివెల అధ్యక్షుడు పంతంగి సందీప్, మండల అధ్యక్షుడు అనంత శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బొడ్డు రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న రఘుమారెడ్డి

చిట్యాల : వెలిమినేడు పీఏసీఎస్ డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి ఢిల్లీలో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, టీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, టీ పీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

మర్రిగూడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సరంపేట గ్రామంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద రజినిసాయిచంద్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయానికి అంబేడ్కర్ పేరు పెట్టి సీఎం కేసీఆర్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. సర్పంచ్ వెన్నమల్ల వెంకటమ్మమధుకర్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నర్సింహ, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్, అధికార ప్రతినిధి బేరె గురుపాదం, రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్, ఐతగోని వెంకటయ్యగౌడ్, వర్కాల వెంకటేష్, వెన్నమల్ల నర్సింహ, గిరి పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిక

మర్రిగూడ మండలంలోని మేటిచందాపురం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు దొడ్డి శ్రీను, గిరి లింగయ్య ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊరిపక్క నగేష్, మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఐతగోని అశోక్, గోలి నర్సింహ, ఏరుకొండ లింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం

కనగల్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీ స్కీములను కచ్చితంగా అమలు చేస్తామని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి అన్నారు. 6 గ్యారంటీ స్కీములపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కనగల్ మండలం జి.యడవెల్లి గ్రామంలో విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో పాలన సాగిస్తోందని విమర్శించారు. నల్లగొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రానున్న ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, పర్సనబోయిన సైదులు, గొని నరేష్, పోలే విజయ్, ఆవుల నరేందర్, శివ, పరమేష్, రాములు, లింగయ్య, రవి, నాగరాజు, సీహెచ్. సైదులు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి, అనూప్‌రెడ్డి

బీఆర్ఎస్ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలి


నల్లగొండ : హౌజింగ్ బోర్డులో కమిటీ హాల్ ప్రహరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

రామగిరి(నల్లగొండ): బీఆర్ఎస్ విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలం అంతాయిగూడెం గ్రామానికి చెందిన 50 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిగిరి పద్మావెంకట్‌రెడ్డి, డీసీసీబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కన్నెబోయిన పెద్ద కొండయ్య, లోడంగి గోవర్ధన్, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్‌బాబు తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ మాధవనగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రూ. 30 లక్షల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, వట్టిపల్లి శ్రీనివాస్, ఆలకుంట్ల మోహన్‌బాబు, రమేష్‌చంద్ర, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కమిటీ హాల్ ప్రహరీ ప్రారంభం

నల్లగొండ : పట్టణంలోని 30వ వార్డు హౌజింగ్ బోర్డులో కమిటీ హాల్ ప్రహరీని ఆదివారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్ గౌడ్, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ నేలపట్ల రమేష్, రాపోలు దత్తగణేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘చలో ఢిల్లీ’ని జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : మహిళా హక్కుల రక్షణ, భద్రత, భరోసా కోసం అక్టోబర్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం కోసం చేపట్టిన జీపు ప్రచార జాతాను ఆదివారం నల్లగొండలో ఆమె ప్రారంభించి మాట్లాడారు. కొండ అనురాధ, తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధని, గోలి వెంకటమ్మ, బొల్లెపల్లి మంజుల, ఎండీ.సుల్తానా, జంజిరాల ఉమా, చిన్నపాక మంజుల పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని చర్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన 1991–92 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్ ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమాచార్యులు, ఆనందం, సువర్ణ, శశికళ, అమిద్, విజయలక్ష్మి, మంజుల, వెంకట్‌రెడ్డి, నాగయ్య, యాదగిరి, హబీబ్, ప్రసాద్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు


ట్రోఫీ స్వీకరిస్తున్న క్రీడాకారులు

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో వల్లాల స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగిన మండలస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు భూపతి ఉపేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలను నిర్వహించడం వల్ల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో మండలస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించిన వల్లాల స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ప్రథమ బహుమతి సాధించిన వల్లాల (ఏ) జట్టుకు రూ.15,016, షీల్డు, ద్వితీయ బహుమతి సాధించిన అడ్లూరు జట్టుకు రూ.10,016, షీల్డు, తృతీయ బహుమతి సాధించిన వల్లాల (బి) జట్టుకు రూ.8016 తోపాటు షీల్డ్ అందజేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సట్టు సైదులు, స్థానిక నాయకులు కొండేటి వేణుగోపాల్‌రెడ్డి, పెరుమాండ్ల నరేశ్, రాజిరికం సతీష్, వల్లాల స్పోర్ట్స్‌క్లబ్ ప్రతినిధులు భూపతి శంకర్, రమేశ్, శ్రీకాంత్, సైదులు, మురళి, అఖిల్, లక్ష్మీనారాయణ, మన్సూర్, సతీష్, మహేశ్ వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో పూజలు, అన్నదానాలు

నల్లగొండ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని 30వ వార్డు హౌజింగ్ బోర్డు కాలనీలో ఆదివారం వార్డు కౌన్సిలర్ మారగోని నవీన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి విగ్రహం వద్ద ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, శ్రీ భక్తాంజనేయ ఆలయ చైర్మన్ నేలపట్ల రమేష్, రాపోలు దత్త గణేష్‌లు పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీపెద్దలు వేణు సంకోజు, జిల్లేపల్లి చంద్రయ్య, ఉపేందర్, దున్న నవీన్‌కుమార్, రాజ్‌కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మర్రిగూడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శ్రీవరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం బీజేపీ జిల్లా నాయకుడు పగిళ్ల వెంకటేష్–పుష్పలత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

అలకాపురి కాలనీలో రక్తదాన శిబిరం

రామగిరి(నల్లగొండ): గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నల్లగొండ పట్టణంలోని అలకాపురి కాలనీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాలనీవాసులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సలీం, స్రవంతి, ప్రసాద్, ప్రదీప్, శివ, జీవన్, క్రాంతి, నరేష్, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.


చండూరు : రాగి జావ అందజేస్తున్న చేనేత పరిరక్షణ సమితి సభ్యులు

భక్తులకు రాగిజావ, వెజ్ సలాడ్ పంపిణీ

చండూరు : మున్సిపల్ పరిధిలోని పద్మావతి కాలనీలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు రాగి జావ, వెజ్ సలాడ్ పంపిణీ చేశారు. చేనేత పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, చిలుకూరి రాధికా శ్రీనివాసులు, దాతలు ఏలె శ్రీనివాసులు, ఏలె నరేందర్, రాపోలు వెంకట సత్యనారాయణ, రాపోలు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వెలిమినేడులో అన్నదానం

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


చిట్యాల : వెలిమినేడులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అంతటి పారిజాత నర్సింహగౌడ్


నల్లగొండ : బీట్ మార్కెట్ వెనుక వీధిలో అన్నదానం చేస్తున్న రాజస్థాన్ యువతి


నల్లగొండ : పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల, మున్సిపల్ చైర్మన్ తదితరులు


నల్లగొండ : అలకాపురి కాలనీలో రక్తదానం చేస్తున్న కాలనీ వాసులు